




విద్యారంగానికి పెద్ద పీట : మేయర్

ప్రజాశక్తి-నెల్లూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నారని నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ తెలిపారు. గురువారం రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక 28వ డివిజన్ పొదలకూరు రోడ్డులోని జెడిపి బాలుర ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే 8వ తరగతి విద్యార్థులకు అందిస్తున్న బైజూస్ ప్రీలోడెడ్ ట్యాబులను వైసిపి రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, వైసిపి నగర అధ్యక్షులు తాటి వెంకటేశ్వర్లు లతో కలిసి పంపిణీ చేశారు. వైసిపి సీనియర్ నాయకులు మిద్దె మురళీకృష్ణ యాదవ్, 28వ డివిజన్ కార్పొరేటర్ చెక్కా అహల్య, 28వ డివిజన్ ఇంచార్జ్ చెక్కా సాయి సునీల్, 33వ డివిజన్ ఇంచార్జ్ కరణం హజారత్ నాయుడు, కో-ఆప్షన్ సభ్యులు షైక్ వహీదా, యంఈఓ తిరుపాలయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేయర్ స్రవంతి

ఏసిబి అడుగేస్తే దడ..!

డిఎం సివిల్ సప్లయ్ కార్యాలయంలో జరిగిన అవినీతి కేసు విషయంలో ఎసిబి దూకుడుగా ముందుకుపోతోంది. నెల్లూరు ఎసిబి డిఎస్పి మోహన్ నేతృత్వంలో కేసును వేగంగా దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటి వరకు 18 మందిని అరెస్ట్ చేసి, రూ.22 కోట్ల వరకు ఆస్తులను రికవరీ చేసినట్లు తెలుస్తోంది. బుధవారం పూర్వపు సివిల్ సప్లయ్ డిఎం ప్రస్తుత సూళ్లూరుపేట ఆర్‌డిఓ రోజ్‌మాండ్ అరెస్ట్‌తో ఒక్కసారి అధికార వర్గాల్లో దడ మొదలైంది. ఈ కేసును ప్రాథమికంగా విచారించిన జెసి కూర్మానాథ్ మొత్తం 32 మంది పేర్లు బయట కొచ్చాయి. రూ.40 కోట్లు అవినీతి జరిగినట్లు గుర్తించారు. ఈ కేసును ఎసిబికి అప్పగించడంతో స్పీడ్ పెరిగింది. ఇప్పటి వరకు 18 మందిని అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుంచి సుమారు రూ.20 కోట్ల విలువైన ఆస్తులు స్వాధీనం చేసుకున్నారు. రోజ్ మాండ్ అరెస్ట్‌తో అధికారవర్గంలో మరింత భయం నెలకొంది. రోజ్‌మాండ్‌ను కస్టడీకి ఇవ్వాలని ఎసిబి అధికారులు కోర్టును ఆశ్రయించారు. విచారణ అనంతరం మరింత ముందుకు కేసు వెళ్లే ఛాన్స్ ఉంది.

- ◆రోజ్‌మాండ్ అరెస్ట్‌తో అధికారుల్లో హడల్
- ◆ఆర్‌డిఓ కస్టడీకి ఎసిబి విజ్ఞప్తి -
- ◆18 మంది అరెస్ట్, రూ.22 కోట్ల ఆస్తులు రికవరీ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సివిల్ సప్లయ్ డిఎం కార్యాలయంలో జరిగిన అవినీతి కేసులో ఎసిబి అధికారులు వేగంగా ముందుకుపోతున్నారు. రాష్ట్ర ఎసిబి అధికారుల ఆదేశాలతో నవంబర్ 6వతేదీన ఎసిబికి అప్పగించారు. ఎసిబి డిఎస్పి మోహన్‌రావు నేతృత్వంలో ప్రత్యేక బృందాలు కేసును వేగవంతం చేశాయి. ఈ కేసుతో సంబంధం ఉన్న సివిల్ సప్లయ్ అధికారులు, ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, బయట వ్యక్తులను అరెస్ట్ చేసే పనిలో ఉన్నారు. మొత్తం రికార్డుల ఆధారంగా విచారణ సాగుతోంది. సూళ్లూరుపేట ఆర్‌డిఓ రోజ్‌మాండ్ అరెస్ట్‌తో ఈ కేసు కీలకమలుపు తిరిగింది. ప్రాథమిక విచారణలో రోజ్‌మాండ్ తనకు ఏమీ తెలియదని, తెలంగాణతోపాటు సంతకం పెట్టానని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. వాస్తవంగా ఎప్పుడో అరెస్ట్ చేయాల్సి ఉండగా, ఎసిబి అధికారులు పక్కాప్లాన్‌తో అరెస్ట్ చేశారు. ఈనెల 9న ఆమె చిన్నకుమార్తె వివాహం జరిగింది. అటు తరువాత అరెస్ట్ చేశారు. ఎవరికీ సమాచారం లీక్ కాకుండా ఎసిబి తన పని తాను చేసుకుంది. ఈ పరిణామాలతో ఒక్కసారి జిల్లా అధికారులు సైతం అవాక్కయ్యారు. రోజ్‌మాండ్ అరెస్ట్‌తో ఆమె కుటుంబ సభ్యులు సైతం ఆందోళన చెందినట్లు తెలుస్తోంది. పెద్ద కుమార్తె అనంతపురం కదిరి డిఎస్‌పిగా పనిచేస్తున్నారు. ఈ పరిణామాలు పోలీసు వర్గాల్లోనూ అలజడి సృష్టించింది. బుధ వారం ఉదయం సూళ్లూరు పేటలో అరెస్ట్ చేసిన ఆమెను వెంటనే కోర్టులో హాజరుపరచడం, కోర్టు జనవరి 4 వరకు రిమాండ్ విధించింది. ఈ కేసులో ఎసిబి ఆమెను విచారించలేదు. దీంతో ఎసిబి డిఎస్పి మోహన్‌రావు రోజ్‌మాండ్‌ను కస్టడీకి ఇవ్వాలని కోర్టును ఆశ్రయించినట్లు తెలిసింది. ఎసిబి కస్టడీకి రోజ్‌మాండ్‌ను అప్పగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆమెను విచారించిన తరువాత మరికొన్ని విషయాలు బయటకు రానున్నాయి. ఈ కేసులో ఎసిబి దూకుడుగా వ్యవహరిస్తోంది. ఈ కేసుతో సంబంధం ఉన్న వ్యక్తులు ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. మొత్తం 32 మంది కేసులో ఉన్నారు. శివకుమార్ భార్య మామ, స్నేహితురాలు ఉష, బావమరిది పవన్ తోపాటు మొత్తం ఇప్పటి వరకు 18 మంది రిమాండ్‌లో ఉన్నారు. సివిల్ సప్లయ్ ఉన్నతాధికారులు మాత్రం రికవరీపైనే దృష్టిపెట్టినట్లు సమాచారం.



రోజ్‌మాండ్, ఆర్‌డిఓ

18మంది అరెస్ట్, రూ.22 కోట్ల ఆస్తులు రికవరీ..!

సివిల్ సప్లయ్ ఆడిట్‌లో బయటపడిన రూ.29.78 కోట్లకు సంబంధించి అక్టోబర్ 14న జెసి 11 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. సివిల్‌సప్లయ్ అధికారుల ఆడిట్ వివరాలు మేరకు దీనిని గుర్తించారు.. సివిల్ సప్లయ్ అధికారులు ఇంటర్నల్ ఆడిట్‌లో వచ్చిన సమాచారం మేరకు 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.6,52,41,821లు, 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.15,70,51,594లు, 2022-23 ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ వరకు రూ.7,55,35,389లు అవినీతికి పాల్పడ్డారు మొత్తం రూ.29.78 కోట్లుగా తొలుత గుర్తించి కేసు నమోదు చేశారు. పొదుపు సమైక్యలకు చెల్లించాల్సిన రూ.10.41 కోట్లలో రూ.7.60 కోట్లు మాయమైనట్లు అధికారులు తేల్చారు. తొలుత రూ.4.50 కోట్లు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌లోనూ, మరో మొత్తం మరో బ్యాంక్‌లో డిపాజిట్ చేశారు. జెసి విచారణలో రూ.40 కోట్లు అవినీతి బయటపడింది. ఇందుకు సంబంధించి 14 ఖరీదైన కార్లను ఎసిబి స్వాధీనం చేసుకుంది. పొలాలు, భవనాలు, ఇన్సూరెన్స్, నగదు, బంగారం, ఇతర ఆస్తులు సుమారు రూ.22 కోట్ల వరకు రికవరీ చేసినట్లు సమాచారం. ఇందులో శివకుమార్ ఆస్తులు ఎక్కువగా ఉన్నాయి. తన స్నేహితురాలు ఉషకు 2 కేజీల బంగారం కొనుగోలు చేసి ఇచ్చారు. ఇందులో 1.5 కేజీలు ఎసిబి అధికారులు రికవరీ చేశారు. కోవూరులో మూడు విల్లాలు, యల్లాయపాళెంలో పొలాలు, ఇతర ఆస్తులు స్వాధీనం చేసుకున్నారు. ఈకేసు ఇప్పుడిప్పుడే తుది దశకు చేరుకున్నట్లు తెలుస్తోంది. త్వరలో మొత్తం కేసును ఛేదించే పనిలో ఎసిబి అధికారులు తలమునకలయ్యారు. జిల్లా ప్రజలతోపాటు, ఉన్నతాధికారులు ఈ కేసును పరిశీలిస్తున్నారు. ఏం జరుగుతుంది. ఇంకెంత మంది అరెస్ట్ అవుతారో చూడాలి.

చెన్నయ్‌కి ప్రత్యేక రైలు నడపాలి

నెల్లూరు : రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన కారణంగా జిల్లా ప్రభుత్వ ఉద్యోగులు తిరుపతి జిల్లా పరిధిలోని పలు ప్రభుత్వ కార్యాలయాలకు విధుల నిర్వహణ నిమిత్తం వెళ్ళాల్సి వస్తుందని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులు సకాలంలో విధులకు హజరైయ్యేందుకు అనువుగా నెల్లూరు నుంచి తడ మీదుగా చెన్నయ్ వరకు ఉదయం 7 గంటల సమయంలో ప్రత్యేక ట్రైన్ నడపాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ కోరింది. గురువారం నెల్లూరు , ప్రధాన రైల్వే స్టేషన్ కు విచ్చేసిన దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ను ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా చైర్మన్ చేజర్ల సుధాకర్‌రావు, జిల్లా జనరల్ సెక్రెటరీ దేవిరెడ్డి రమాణారెడ్డి, పలు ఉద్యోగ సంఘాల నాయకులు కలిసి సమస్యను వివరించారు. రైల్వే డిఆర్‌ఎం విజయవాడ శివేంద్రమోహన్, రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ కుమార్, గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు సతీష్ రెడ్డి సిటీ అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం, ట్రెజరీ అసోసియేషన్ నాయకులు.... మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు అనిత, ఉద్యోగ సంఘ నాయకులు చరణ జ్యోతి పాల్గొన్నారు.

25న జమున స్మారక పురస్కారం

నెల్లూరు : ఈ నెల 25వ తేదిన నగరంలోని డాక్టర్ పెళ్లకూరు జయప్రద సోమిరెడ్డి స్వగహంలో జమున స్మారక నానీల పురస్కారం, 2022 మరియు డాక్టర్ జయప్రద నవల పురస్కారం సభ నిర్వహిస్తున్నట్లు పెన్నా రచయితల సంఘం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమంలో హీరో నవల రచయిత ప్రభాకర్ జానీ,అమ్మ నానీలు రచయిత పుచ్చకాయల బ్రహ్మాజీ రావులకు సైతం పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథి డాక్టర్ మాడుభూషి సంపత్ కుమార్ హాజరౌతారన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక కార్పోరేషన్ కార్యాలయంలో గురువారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మేయర్ స్రవంతి జయవర్ధన్ ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. నగర పాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో విద్యుత్ కాంతుల నడుమ క్రిస్మస్ ట్రీ, క్రీస్తు జననం కళాఖండాలను ప్రదర్శించారు. కమీషనర్ డి.హరిత, కార్పొరేటర్లు యాకసిరి వాసంతి, చేజెర్ల మహేష్, కో-ఆప్షన్ సభ్యులు మోబీన, నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల శ్రేయస్సే ముఖ్యం : కాకాణి

ప్రజాశక్తి -వెంకటాచలం



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న దృశ్యం

రైతుల ప్రయోజనాలే పరమావధిగా పనిచేస్తున్నామని వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పులితీగలపాడు, కందలపాడు గ్రామాల్లో గురువారం కనుపూరు మెయిన్ కెనాల్ పై సుమారు రూ. 60 లక్షలతో నిర్మించిన రెండు బ్రిడ్జిలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల చిరకాల కోరికలను నెరవేరుస్తున్నామన్నారు. గతంలో శంకుస్థాపనలకు శిలాఫలకాలు వేశారని, తమ ప్రభుత్వం ప్రారంభోత్సవాలకు శిలాఫలకాలను ఆవిష్కరిస్తూ దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న అభివద్ధి పనులను పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. పులితీగలపాడు, కందలపాడు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించినప్పుడు ప్రజలు ఈ బ్రిడ్జిలు నిర్మించాలని కోరారని, ఈ మేరకు అనతి కాలంలోనే ఈ బ్రిడ్జిల నిర్మాణాలను శాశ్వతప్రతి పాదికన పూర్తిచేసి ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికను నెరవేర్చమన్నారు. ఎన్నో దశాబ్దాలుగా పులితీగలపాడు బ్రిడ్జి శిథిలావస్థకు చేరి రాకపోకలకు ప్రజలు అనేక ఇబ్బందులు పడే వారని, నేటితో ఆ ఇబ్బందులు పూర్తిగా తీరిపోయాయన్నారు. అలాగే రైతులకు సంబంధించి త్వరలోనే చుక్కల భూముల సమస్యకు పరిష్కారం చూపిస్తూ వేల ఎకరాల భూములకు పట్టాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. రైతుల ప్రయోజనాలే పరమావిధిగా పనిచేస్తున్నట్లు చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలు కోరిన సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. జలవనరుల శాఖ సెంట్రల్ డివిజన్ డిఈ నాగరాజు, ఎంపీడీవో సుస్మిత, తాసిల్దార్ నాగరాజు, ఎంపీపీ మంద కవిత ఉప ఎంపీపీ కోదండరాం రెడ్డి మాజీ జెడ్పిటిసి మందల వెంకట శేషయ్య కో ఆప్షన్ సభ్యులు హుస్సేన్ సర్పంచులు కడివేటి శివ, వల్లూరు లక్ష్మమ్మ, నాటకం శ్రీనివాసులు పాల్గొన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించండి : కమిషనర్

ప్రజాశక్తి-నెల్లూరు



నగర పాలక సంస్థ పరిధిలో వాణిజ్య ప్రకటనల ప్రదర్శనకు చెల్లించాల్సిన పన్నులను సకాలంలో చెల్లించి నగరాభివద్ధికి సహకరించాలని యాడ్ ఏజెన్సీ నిర్వాహకులను కమిషనర్ హరిత సూచించారు. గురువారం కార్పోరేషన్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో పట్టణ ప్రణాళికా విభాగం సిబ్బంది, యాడ్ ఏజెన్సీ నిర్వాహకులతో కమిషనర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యాడ్ ఏజెన్సీలకు డిస్ప్లే డివైస్ ఫీస్ గురించి వివరించి, ప్రకటనల నిర్వాహకులకు ఉన్న సమస్యలను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. యాడ్ ఏజెన్సీ నిర్వాహకులకు ఉన్న అభ్యంతరాలను రాతపూర్వకంగా సమర్పించాలని, పరిశీలించి పరిష్కరించేందుకు కషి చేస్తామని కమిషనర్ తెలిపారు. యాడ్ ఏజెన్సీల పన్నుల బకాయిలను ప్రణాళి కాబద్ధంగా వసూలు చేయాలని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ యాడ్ ఏజెన్సీల నిర్వాహకులు, నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో బోల్తా -పలువురికి గాయాలు

ప్రజాశక్తి -కందుకూరు : మండలంలోని గుళ్లపాలెం అడ్డరోడ్డు వద్ద గురువారం ఉదయం ప్యాసింజర్ ఆటో బోల్తాపడి పలువురు మహిళలకు గాయాలయ్యాయి. రాళ్లపాడు గ్రామానికి చెందిన మహిళా కూలీలు కందుకూరు వైపు వెళ్తుండగా వారు ప్రయాణిస్తున్న ఆటో అదుపుతప్పి రోడ్డు ప్రక్కన తిరగబడింది. ఆ సమయంలో అటుగా వెళ్తున్న కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, ఆయన వెంట ఉన్న నాయకులు వెంటనే స్పందించి ఆటోలో ఉన్నవారిని బయటకు తీశారు. ప్రమాద వివరాలు తెలుసుకోవడంతో పాటు గాయపడ్డ మహిళలను నాగేశ్వరరావు కారులో కందుకూరు ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా, మిగతా వారంతా చిన్న చిన్న గాయాలతో క్షేమంగా బయటపడ్డారు. బాధితులు ఇంటూరి నాగేశ్వరరావుకి ధన్యవాదాలు తెలిపారు.

నెల్ కాస్ట్‌కు 'ప్రకాశం' కృతజ్ఞతలు

ప్రజాశక్తి -కందుకూరు : ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ విభాగ అధ్యాపకులు మీరా షరీఫ్, ఎస్. ఎం.రూప, ఆరిఫ్‌తోపాటు ఎంబిఎ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్.ఎస్.కె దస్తగిరి. నెల్ కాస్ట్ పరిశ్రమను రెండో సంవత్సరం విద్యార్థులు గురువారం సందర్శిం చారు. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ అనుమతి ఇవ్వడమే కాకుండా ప్రతిభావంతులతో పరిశ్ర మలో పలు యంత్రాల పనితీరును విద్యార్థులకు ఆసక్తికరంగా వివరింప చేశారు. ఆ విధా నానికి కతజ్ఞతగా విద్యార్థుల కోరిక మేరకు అధ్యాపకుల మెమెంటో బహుకరించారు. అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఆర్.శశి కుమార్, ప్లాంట్ మేనేజర్ ఎం.శ్రీనివాస మూర్తిలకు కతజ్ఞతలు తెలిపారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.



బాస్కెట్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 14 మంది విద్యార్థులు బాస్కెట్‌బాల్ జిల్లా జట్లకు ఎంపికయ్యారు. కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా బాస్కెట్‌బాల్ అండర్ 14, అండర్ 17 బాలుర విభాగంలో ఎంపికలు గురువారం జరిగాయి. ఈ ఎంపికల కార్యక్రమంలో కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 14 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరందరూ రాష్ట్రస్థాయిలో జరిగే బాస్కెట్‌బాల్ పోటీలలో పాల్గొంటారని పాఠశాల పిడి శ్రీనివాసరావు తెలిపారు. వీరిని పాఠశాల హెచ్‌ఎం టి అనురాధ, పిడి రత్నాకర్ రావు, పీఈటి రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు దంత వైద్య శిబిరం

రాపూరు : స్థానిక, తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నేడు కిరణ్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత దంత, కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ కోఆర్డినేటర్ షేక్ హుమాయున్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

24,25 తేదీల్లో

31వ వాకర్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్

ప్రజాశక్తి -నెల్లూరు : 5తేదీల్లో నేతాజీ జయహో పేరున నెల్లూరులోని కస్తూరిబా గార్డెన్‌లో వాకర్స్ ఇంటర్నేషనల్ 31వ కన్వనెన్షన్ జరగనుంది. ఈ విషయాన్ని వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు నేతాజి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎంపిలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీద మస్తాన్‌రావు, ఎంఎల్‌ఎలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పి అనిల్‌కుమార్ యాదవ్ పాల్గొంటారన్నారు. తొలిరోజు 24న వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 125 జిల్లాల వాకర్స్ క్లబ్‌లకు సంబంధించి ప్రతినిధులు పాల్గొంటారన్నారు. 25వ తేదీన 2023 సంవత్సరానికి డాక్టర్ ఎస్‌పి రవీంద్రను వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేస్తారన్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. టివి ఆర్టిస్ట్ బి హిరాజ్, గజల్ శ్రీనివాస్ తదితరులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తారన్నారు. వాకర్స్ మిత్రులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

టిఎన్‌ఎస్‌ఎఫ్ నిరసన

ప్రజాశక్తి-పొదలకూరు :మండలంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని టిఎన్‌ఎస్‌ఎఫ్ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు సందీప్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎంఇఒ కార్యాలయం వద్ద టిఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

నెల్లూరు : విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ ఆదర్శం అని నెల్లూరు జిల్లా నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం బుజబుజనెల్లూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సెట్నెల్ సీఈఓ పుల్లయ్య, పిఎంపి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, పిఎంపి అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, సెట్నెల్ మేనేజర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కందుకూరు : శ్రీ గాయత్రీ విద్యా సంస్థల్లో గణిత దినోత్సవం గురువారం నిర్వహించారు. గాయత్రీ విద్యా సంస్థల చైర్మన్ సిహెచ్ రామకష్ణ రావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఉష చంద్రిక, జూనియర్ కళాశాల, క్యాంపస్ ఇంచార్జి పాతూరి వెంకటేశ్వర్లు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పోలిశెట్టి గీత శ్రీనివాస రావు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా నేమాని కష్ణ తేజ, సాయి ప్రసూనా హాజరు హాజరై మాట్లాడారు.

అవెన్యూ స్కూల్లో.. అవెన్యూస్ సీనియర్ సెకండరీ స్కూల్లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అకాడమిక్ డీన్ కళా కష్ణస్వామి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా గణితంలో రామానుజన్ చేసిన సేవలను పలువురు కొనియాడారు. కరస్పాండెంట్ పెనుబల్లి కష్ణ, చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ మనుబోలు సుబ్బరాయుడు, గణిత ఉపాధ్యాయుల పాల్గొన్నారు. వివిధ సాంస్కతిక కార్య క్రమాలు ఆకట్టుకున్నాయి.

ఆక్స్‌ఫర్డ్‌లో.. పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్లో గురువారం గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడారు.. రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన సేవలను కొనియాడారు. పాఠశాల డైరెక్టర్ జి బాలభాస్కర్ మాట్లాడారు. పాఠశాల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, కాలేజీ డైరెక్టర్ బి నరేంద్ర, ప్రిన్సిపాల్స్ ఎం రామారావు, ఎం మల్లికార్జున పాల్గొన్నారు.

టిఆర్ఆర్‌లో.. టి ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవం జరిగింది. కళాశాల గణిత అధ్యాపకులు బీవీ కాశీరత్నం అధ్యక్షత వహించారు. అతిథిగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ టి సుబ్బారావు గణిత దినోత్సవం యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. మరో విశిష్ట అతిథి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణిత అధ్యాపకులు కె శ్రీనివాసులు మాట్లాడారు.

పొదలకూరు : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో గురువారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పళ్ళు పాఠశాలలో రామానుజన్ జయంతి సందర్భంగా చిత్రపటాలకు పలువురు పూలమాలవేసి అంజలి ఘటించారు.



కందుకూరులో...

పట్టణంలోని అమరావతి ఇంగ్లిష్ మీడియం పాఠశాల లోనూ వేడుకలు జరిగాయి. కరస్పాండెంట్ కె సురేష్ రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు.


తోటపల్లిగూడూరు :మండలంలో సౌత్ ఆములూరులోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు షేక్. అహ్మద్ బాషా ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ ముఖ్య అతిథిగా మండల ఉపాధ్యక్షులు చెరుకూరు శ్రీనివాసులు నాయుడు పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు ఏ. సుభాషిణి, వాలంటీర్ అపర్ణ, కమిటీ చైర్మన్ స్వాతి, వైస్ చైర్మన్ గిరిజా కుమారి పాల్గొన్నారు.

రాపూరు : గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు వినాయక జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ బాగా చదివి ఒక ఉన్న స్థాయికి చేరుకోవాలని ఆయన పిల్లలని ఉద్దేశించి ప్రసంగించారు. ప్రిన్సిపాల్ వై పవన్ కుమార్ రెడ్డి, లెక్చరర్స్ మహేష్, సుజాత పాల్గొన్నారు.

ప్రకాశం' విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

'ప్రజాశక్తి -కందుకూరు

నాలుగు గోడల మధ్య బోర్డు చదువులకు పరిమితం కాకుండా ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థుఱ పారిశ్రామిక సందర్శనకు ప్రాధాన్యమిస్తున్నట్లు కరస్పాండెంట్ కంచర్ల రామయ్య, సాంకేతిక డైరెక్టరు డాక్టర్ కె.విజయ్ శ్రీనివాస్తుఱ సంయుక్త ప్రకటనలో వెల్లడించారు. రెంషఎ సంవత్సరం ఎలక్ట్రికల్ విద్యార్థులు గురువారం నెడ్ కాప్ విండ్ మిల్, నెల్ కాస్ట్ ఐరన్ కంపెనీలలో వివిధ విభాగాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. విండ్ మిల్ పనితీరును కంపెనీ ప్రతినిధి ద్వారా విద్యార్థులు సంపూర్ణంగా తిలకించి ఆలకించారని ఈఈఈ విభాగ అధ్యాపకులు ఎస్‌యం. రూప, మీరా షరీఫ్, ఏడుకొండలు, ఎస్ కే ఆరిఫ్ లు పేర్కొన్నారు. 2004లో నెల్లూరులోని నరసింహకొండలో 2.50 మెగావాట్ల విండ్ ఫామ్‌ను, జొన్నవాడ కామాక్షి దేవాలయం, నరసింహ స్వామి దేవాలయన్ని ప్రకాశం ఇం/తీనీరింగ్ కళాశాల రెండో సంవత్సరం ఇఇఇ విద్యార్థులు సందర్శించారు. విండ్ టర్బైన్లు ఎలా పని చేస్తాయి, విండ్ టర్బైన్లు గాలిలోని గతి శక్తిని యాంత్రిక శక్తిగా ఎలా మారుస్తాయి అనే అంశాన్ని, ఈ యాంత్రిక శక్తి ద్వారా జనరేటర్ విద్యుత్‌గా ఎలా మార్చగలదు అనే అంశాన్ని కళ్ళకు కట్టినగా ప్లాంట్ మేనేజర్ వి. రామలింగయ్య విద్యార్థులకు వివరించారు. నెల కాస్ట్ ఐరన్ కంపెనీ ఆటోమొబైల్ వాహనాలకు అవసరమైన విడిభాగాలను తయారు చేస్తుందని అకాడమిక్ ఇన్ చార్జి ఎస్.ఎం. మీరావలి తెలిపారు. ప్రపంచ దేశాలలో విడిభాగాల తయారీలో అగ్రగామి కంపెనీగా కంపెనీ ప్రతినిధులు విద్యార్థులకు వివరించారు. గ్లోబల్ కంపెనీ గా ప్రసిద్ధి చెందిననెనల్ కాస్ట్ కంపెనీ సందర్శన అవకాశాన్ని కల్పించిన అధికారులకు ఎం.బీ.ఎ విభాగపు సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ దస్తగిరి కతజ్ఞతలు తెలిపారు.



ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా రాష్ట్రంలో ఉన్నటువంటి 4.56 లక్షల ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ల్యాప్‌ట్యాప్‌లు పంపిణీ చేయడం రాష్ట్ర చరిత్రలో నవ విద్యాశకమని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి అభివర్ణించారు. గురువారం కందుకూరు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఆయన విద్యార్థినులకు ఆయన ట్యాబులను పంపిణీ చేశారు. ఆర్‌జేడి సుబ్బారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి తనకు తండ్రి సమానుడని ఉద్విగ్నంగా తెలిపారు. మహీధర్ రెడ్డి విద్యాశాఖకు నిరంతరాయంగా సహాయ సహకారాలు అందిస్తారని ఆయన కతజ్ఞతాపూర్వకంగా చెప్పారు. విద్యార్థులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



వెంకటాచలంలో..

ప్రజాశక్తి -ఉలవపాడు : రాష్ట్ర ము ఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ ఎడ్యుకేషన్ లో భాగంగా ఉలవపాడు మండలంలో వివిధ హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్న 653 విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేసిన కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి పంపిణీ చేశారు. యంపిడిఒ చెంచమ్మ ,స్థానిక సర్పంచ్ నాగలక్ష్మి, కస్తూరి భాయి పాఠశాల అమతవలీ, రామాయపట్నం యస్.కె షావకతుల్లా పాల్గొన్నారు.

వెంకటాచలం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో అమలు చేస్తున్న అనేక సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కనుపూరు జెడ్‌పి హైస్కూల్లో గురువారం ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ట్యాబ్ ల పంపిణీకి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం లో రూ. 10 కోట్ల విలువైన 3130 ట్యాబ్ లను అందిస్తున్నట్లు చెప్పారు. ఎంపిపి మందా కవిత, సర్పంచ్ నాటకం శీనయ్య, మాజీ జెడ్పిటిసి మండల వెంకట శేషయ్య ఉప ఎంపీపీ కోదండరామిరెడ్డి, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి, ఎంపీడీవో సుస్మిత, తహసిల్దార్ నాగరాజు, హెచ్‌ఎం కష్ణారెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

నేడు వలేటివారిపాలెంలో..

వలేటివారిపాలెం : వలేటివారిపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేయనున్నారు. ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి హాజరవుతున్నట్లు ఎంఇఒ రవికుమార్ తెలిపారు.

నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి -ఉలవపాడు : మండల కేంద్ర మైన ఉలవపాడులో ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రంలో ఆయాలుగా పనిచేస్తు కార్యాకర్తలుగా పదోన్నతి పొందిన వారికి శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి చేతుల మీదు నియమ పత్రాలు గురువారం అందజేశారు. సిడిపిఒ రవణమ్మ, యంపిడిఓ చెంచమ్మ, నాగలక్ష్మి, సూపర్ వేజరు పాల్గొన్నారు.

ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి -కందుకూరు : స్థానిక పురపాలక సంఘం ఎస్ఎస్ ట్యాంక్ దగ్గర ఎమ్ఐ జి లేఔట్ లో వాటర్ ట్యాంక్ నిర్మాణనికి గురువారం భూమి పూజ చేసి మొక్కలను ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి నాటారు. విసి బాపి రెడ్డి, ప్రజారోగ్య శాఖ ఎస్ఇ, ఇఇ, డిఇ, జెసి మునిసిపల్ అధికారులు డిఇ, టిసిఒ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కొనసాగిన 'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి -పొదలకూరు :మండలంలోని బత్తులపల్లి పంచాయతీ పరిధిలోని భోగసముద్రం గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండో రోజు కొనసాగింది. మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. పలు అభివద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. ప్రతి గడప లో మంత్రి కాకాణికి మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు గోగిరెడ్డి గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఉడత రమేష్, మద్దిరెడ్డి రమణారెడ్డి, వి శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.


కేన్సర్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి -వెంకటాచలం : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ఉమెన్స్ సెల్ మరియు రోటరీ క్లబ్ శక్తీ ఆధ్వర్యంలో గురువారం క్యాన్సర్ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపకులపతి ఆచార్య జి యం సుందరవల్లి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. విశిష్ట అతిథి డాక్టర్ హరిత క్యాన్సర్‌పై ఉన్న సందేహాలు, అపోలను వివరించారు. ఆడపిల్లల్లో 9 నుండి 26 ఏళ్ల వయస్సులోపువారూ ఉవిధిగా సర్వికల్ వ్యాక్సినేషన్ వేయించుకోవాలన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్యా జి.విజయా నంద్ కుమార్ బాబు, ఆచార్య అందే ప్రసాద్, డైరెక్టర్ ఐ ఎల్ శ్రీకన్య రావు, శ్రీమతి ఎస్ .జ్యోతి రెడ్డి రోటరీ క్లబ్, మరియు మహిళా విద్యార్థులు భోధన, భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

'అవ్వారు'కు జాతీయ స్థాయి అవార్డు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయుడికి జాతీయ స్థాయి అవార్డు వరించింది. మండలంలోని కష్ణారెడ్డిపాళెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న అవ్వారు శ్రీధర్‌బాబుకు జాతీయ స్థాయి ఎక్సరే ఉత్తమ కవితా అవార్డు దక్కింది. విజయవాడలోని ఎక్సరే సాహితీ సంస్థ గత 41 ఏళ్ల నుంచి ప్రతి ఏటా అత్యంత ప్రతిష్టాత్మక కవిత అవార్డులు అందజేస్తూ వస్తోంది. ఈ ఎక్సరే సాహితీ సంస్థ వారు నిర్వహించిన కవితా పోటీలలో నెల్లూరుకు చెందిన అవ్వారు శ్రీధర్ బాబును ఎక్సరే ఉత్తమ అవార్డుకు ఎంపిక చేసింది. అవ్వారు శ్రీధర్ బాబు రచించిన "లాటరీ తగలని ఉదయాలు" అన్న కవిత జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డుకు ఎంపిక అయ్యింది.విజయవాడలో ఐఎంఏ హాల్ నందు జరిగిన అవ్వారు శ్రీధర్ బాబు సన్మాన కార్యక్రమానికి మాజీ ఉప సభాధిపతి మండలి బుద్ధ ప్రసాద్, ప్రముఖ సాహితీ వేత్త మానసిక వైద్య నిపుణులు ఇండ్ల సుబ్బారెడ్డి, ఎక్స్ రే వ్యవస్థాపకులు కొల్లూరి ఉన్నారు.

చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయండి : ఇంటూరి



ప్రజాశక్తి -కందుకూరు : ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఈనెల 28వ తేదీన కందుకూరు నియోజకవర్గానికి వస్తున్న టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటనను జయప్రదం చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. గుడ్లూరు మండలం లోని 20కి పైగా గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. ముఖ్య నేతలు, కార్యకర్తలతో చర్చించారు. ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చేలా చూడాల న్నారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా చంద్రబాబు నాయుడు కార్యక్రమా నికి జనం వెల్లువలా తరలివస్తు న్నారన్నారు. ఆయన వెంట గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, నాయకులు బబ్బూరి నాగేశ్వరరావు, పువ్వాడి వేణుగోపాల్, ఉమ్మడిపోలు కోటేశ్వరరావు, తాటిపర్తి రామకష్ణ, మద్దసాని కష్ణ పాల్గొన్నారు.

యూరియా కొరతతో అవస్థలు..!

..బస్తా రూ.350 విక్రయం
..రంగు కాగితాలపై బిల్లులు
..ఆందోళనలో అన్నదాతలు


రైతు బండ హరి రెడ్డి


రైతు సుధీర్



ప్రజాశక్తి-అల్లూరు

మండలంలో రైతన్నలను ఎరువులు, పురుగుమందు వ్యాపారులు నిలువు దోపిడీ చేస్తున్నారు. యూరియా కొరత తీవ్రంగా ఉన్న కారణంగా వ్యాపారులు బస్తాన్ని దర్జాగా 350 రూపాయలకు విక్రయిస్తున్నారు. అదే బస్తాను రైతు భరోసా కేంద్రంలో కేవలం రూ.267.70 పైసలకు రైతులకు అందజేస్తున్నారని పలువురు రైతులు తెలియజేశారు. కేవలం రంగు కాగితాలపై బిల్లులు వేసి ఏమార్చి మరి దోచుకుం టున్నారు. ఆయా రైతు భరోసా కేంద్రాల్లో వచ్చే యూరియా రైతులకు సరిపోకపోవడంతో వ్యాపా రస్తులను ఆశ్రయిస్తున్నారు. అవసరాలను ఆసరాగా తీసుకుని వ్యాపారులు ఇదే అదునుగా రైతులకు అందిన కాడికి దోచుకుం టున్నారని వారంటున్నారు. ప్రధా నంగా వ్యవసాయ భూమికి సంబంధించిన పాస్ బుక్, వన్ బి అడంగల్ ఉన్న రైతులకు మాత్రమే విత్తనాలు, ఎరువులను అందజే యడం జరుగుతుంది. అనేకమంది కౌలు రైతులు, చెరువులు, వాదలు, ప్రభుత్వ భూములు, అగ్రిమెంట్‌లు ఉన్న ఎంతో మంది రైతులకు కొన్ని పొరపాట్ల వల్ల ఇబ్బందులు పడుతున్నారు. ఈకెవైసి చేసి వేలిముద్ర వేస్తే ఆయా రైతు భరోసా కేంద్రాలలో అధికారులు యూరియాను సరఫరా చేస్తుంటారు. కొంతమంది రైతులకు ఈ అవకాశం లేకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు. మండల మంతా పూర్తిగా వ్యవసాయంపై ఆధారప డడంతో ఎగుమతి అయ్యే యూరియా సరిపోక పోవడంతో రైతులు అల్లాడిపోతున్నారు. అంతేకాకుండా ఇటీవల మాండోస్ తుపాన్ ప్రభావంతో అధికంగా కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతులు ప్రస్తుతం వ్యవసాయ పనుల్లో పూర్తిగా నిమగ్నమై ఆయా పనులు చేసుకుంటున్న క్రమంలో తీవ్ర యూరియా కొరతతో రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది వ్యాపారస్తులు స్టాక్ బోర్డులో సరైన సమాచారం ఉంచకుండా రైతులను దగా చేస్తున్నారని విమర్శిస్తున్నారు. గ్రౌండింగ్ లెవెల్‌లో ఒక స్టాక్, గోదాముల్లో ఒక స్టాక్ మెయింటినెన్స్ చేస్తున్నారని వీరిపై ఇంతవరకు ఎలాంటి చర్యలూ లేవని అంటున్నారు.

అల్లూరుకి చెం దిన వ్యవసాయ రైతు బండ హరి రెడ్డి మాట్లాడుతూ యూరియా కొరతతో రైతులు అనేక ఇబ్బందులు చెందుతున్నారని పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాలలో యూరియా లేనందున వ్యాపారస్తులు బస్తాన్ని 350 రూపాయలకి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను దోచుకుం టున్నా అంతా చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే భారీ వర్షాలతో రైతులు సర్వనాశనం కాగా అధిక ధరల పిడుగు తో తల్లడిల్లి పోతున్నా రన్నారు. కొంతమంది రైతుల ముసుగులో వచ్చిన యూరియాని గుడివాడ గుంట కాలనీ వద్ద ఒక గోదాములో నిల్వ ఉంచారని తెలిపారు. ఎరువులు, పురుగు మందుల వ్యాపారులు రంగు కాగితాలపై బిల్లులు వేసి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి వారిపై వ్యవసాయ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

సింగపేటకు చెందిన రైతు సుధీర్ మాట్లాడుతూ రైతులకు ఎరువులు, పురుగు మందులు అధిక ధరలతో వ్యక్రయిస్తుంటే అధికారులు ఏంచేస్తున్నారని ఎద్దేవా చేశారు. రైతు ప్రభుత్వంలో రైతులకు జరిగే న్యాయం ఇదేనా అంటూ ఆయన ప్రశ్నించారు. యూరియా దొరకక రైతులు అల్లాడుతుంటే వ్యాపారస్తులు దర్జాగా దోచుకుంటున్నారని ఆరోపించారు. కౌలు రైతులు, సన్న,చిన్న కారు రైతులు అధిక ధరలు వెచ్చించి యూరి అని కొనుగోలు చేస్తున్నారని ఇదేనా రైతులకు జరిగే న్యాయం అంటూ ప్రశ్నించారు. ప్రతి ఎరువులు,పురుగుమందుల షాపుల వద్ద కచ్చితంగా స్టాక్ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్టాక్ బోర్డుల వివరాలు వెల్లడించకుండా అంతా గారడి చేస్తున్నారంటూ విమర్శించారు. ఇకనైనా అధికారులు మేల్కొని రైతులకు న్యాయం చేయాలని కోరారు.

సంబంధిత విషయంపై మండల వ్యవసాయ అధికారి వేణుగోపాలరావును వివరణ కోరగా యూరియాను అధిక ధరలకు విక్రయించినట్లు తనకు రైతులకు ఫిర్యాదు చేస్తే తక్షణమే చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. రైతు భరోసా కేంద్రాలకు వచ్చిన ఎరువులను ఎప్పటికప్పుడు రైతులకు అందిస్తున్నామని తెలిపారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-సీతారామపురం

గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస అయ్యంగార్ రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గురువారం స్థానిక వేద గర్భ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పాఠశాల అడ్మినిస్ట్రేటర్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. శ్రీనివాస రామా నుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

మర్రిపాడు

ప్రపంచ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని చుంచులూరు ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడారు. పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడు మురళీ మోహన్‌ను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అశోక్, వెంకటరెడ్డి, రబ్బాని, రేవతి, సురేంద్ర, మాధవరావు, ఖాజా రసూల్, పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎఎస్‌పేట

మండలంలోని పలు పాఠశాలల్లో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల, కస్తూరిబా విద్యాలయం, కావలి ఎడవల్లిలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో గణిత మేధావి, శ్రీనివాస రామా నుజన్, జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నేషనల్ మాథ్స్ డే ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హమీద్, ఎడవల్లి ప్రధానోపాధ్యాయులు ఓ. వెంకటేశ్వర రావు, కస్తూరిబా గాంధీ ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, గణిత ఉపాధ్యాయుని లావణ్య, గణిత ఉపాధ్యాయులు, హరికష్ణ, యు. దేవరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉదయగిరి

జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజం చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపా ధ్యాయులు విద్యార్థులు నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థుల వేషధా రణ లతో కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు.. కార్యక్రమం లో ఉపాధ్యాయులు విద్యా ర్థులు పాల్గొన్నారు.

కొడవలూరు

మండలంలోని నార్తు రాజుపాలెంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ గణిత శాస్త్ర విభాగం సమైక్యంగా జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించినట్లు తెలిపారు. గణితంలో అంతర్జాతీయగా విశేష ప్రతిభగల శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పెనుబల్లి బాబు నాయుడు, డైరెక్టర్లు పెనుబల్లి కష్ణ చైతన్య, పీఎస్ఆర్‌కె ప్రసాద్, ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం, గణిత విభాగ అధ్యాపకులు చంద్రశేఖర్, శ్రీధర్, వెంకటేశ్వర్లు, ఫర్హాన, నాగేంద్రబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కావలి వివిఎస్‌యు

పట్టణంలోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ కళాశాలలో గురువారం శ్రీని వాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలప్రధానాచర్యులు గణిత శాఖ ప్రధానాచార్యులు ఆచార్య శ్రీనివాస రావు పాల్గొని ప్రసంగిం చారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ బి. వెంకటేశ్వర్లు, డాక్టర్ భరత కుమార్, ప్రసాదరావు, శ్రీలలిత జ్యోతి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కావలి మున్సిపల్ పాఠశాలలో

యూత్ ఎంఫోర్సుమెంట్ సొసైటీ (ఎస్)ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు ఎం . వి . ఎన్ . ప్రసాద్ రావుసౌజన్యంతో కావలి పట్టణ వెంగళరావు నగర్ లో గల శ్రీపొట్టి శ్రీరాములు మునిసిపల్ పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం . సుబ్బా రావు, స్కూల్ అసిస్టెంట్ సయ్యద్. హయ్యుల్,హయ్యుమ్, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మెన్ గోళ్ల. అమరజ్యోతి, వైస్ చైర్మెన్ సయ్యద్. ఘనీబాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోవూరు

జిల్లాలోని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాల గీతాంజలి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నా లజీలో గురువారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి సుబ్బారావు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.సందీప్‌లు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ఎస్ అండ్ హెచ్ విభాగధిపతి డాక్టర్ పిఎం కిషోర్, అధ్యాపక బందం, వివిధ విభాగ్యపతులు పాల్గొన్నారు

సి.పి.సి. ఆర్డర్ 21 రూల్ 66 నోటీసు
కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఇ.పి.నెం. 21 / 2017
ఓ.యస్.నెం.19 / 2016

పొదపాటి మల్లికార్జున రావు - D.H.R./వాది
V/s
రావి బృందావన గోపీకృష్ణ - J.D.R./ప్రతివాది

టు,
రావి బృందావన గోపీకృష్ణ @ బృంద గోపికృష్ణ, తండ్రి **అచ్చయ్య నాయుడు,** 10వ వార్డు, డోరు నెం.10-2-59, కోటారెడ్డి నగర్, కందుకూరు టౌన్ మునిసిపాలిటీ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరు ఇ.పి. షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై డిక్రీ బాకీ రాబట్టుట కొరకు వేలం వేయమని D.H.R. కోరినందున అందుకు వేలం షరతులు నిర్ణయించుటకు నీకుగల అభ్యంతరములు తెలుపుకొనుటకు గాను తే30-12-2022 దిన వాయిదా వేయబడివున్నది. కాన సదరు వాయిదా రోజు ఉదయం 10.30 గం॥లకు పై కోర్టులో హాజరై నీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడలపై ఇ.పి.ని పరోక్షమందు తీర్మానించబడును.

(కోర్టు ఉత్తర్వులతో)
సి.హెచ్. హరికృష్ణ
న్యాయవాది, కందుకూరు

సి.పి.సి. ఆర్డర్ 21 రూల్ 66 నోటీసు
కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఇ.పి.నెం. 20 / 2017
ఓ.యస్.నెం.20 / 2016

పొదపాటి ప్రసన్న కుమారి - D.H.R./వాది
V/s
రావి బృందావన గోపీకృష్ణ - J.D.R./ప్రతివాది

టు,
రావి బృందావన గోపీకృష్ణ @ బృంద గోపికృష్ణ, తండ్రి **అచ్చయ్య నాయుడు,** 10వ వార్డు, డోరు నెం.10-2-59, కోటారెడ్డి నగర్, కందుకూరు టౌన్ మునిసిపాలిటీ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరు ఇ.పి. షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై డిక్రీ బాకీ రాబట్టుట కొరకు వేలం వేయమని D.H.R. కోరినందున అందుకు వేలం షరతులు నిర్ణయించుటకు నీకుగల అభ్యంతరములు తెలుపుకొనుటకు గాను తే30-12-2022 దిన వాయిదా వేయబడివున్నది. కాన సదరు వాయిదా రోజు ఉదయం 10.30 గం॥లకు పై కోర్టులో హాజరై నీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడలపై ఇ.పి.ని పరోక్షమందు తీర్మానించబడును.

(కోర్టు ఉత్తర్వులతో)
సి.హెచ్. హరికృష్ణ
న్యాయవాది, కందుకూరు

IN THE COURT OF THE IVth Addl. DISTRICT JUDGE : NELLORE
G.O.P.No. 634 / 2022

(In the matter of the estate of the minor **Thathapudi Mohith Kumar,** Son of Late **Kamalakar,** Hindu, aged about 14 years, residing at Door No.11-33-496/A1, Biragula vari Street, Thufan Nagar, Kavali S.P.S.R. Nellore District.).

Thathapudi Anusha, Wife of Late **Kamalakar,** represented by his mother and Natural Guardian of minor **Thathapudi Mohith Kumar,** Son of Late **Kamalakar** - Petitioner
Vs
NIL - Respondent

జనరల్ నోటీసు

పై నంబరున పిటిషనరుకు మైనరు కుమారుడైన తాతపూడి మోహిత్ కుమార్ తండ్రి లేట్ తాతపూడి కమలాకర్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిలో హక్కు కలిగిన 1/3వ భాగంను మైనరు తరపున ఇతరులకు విక్రయించుటకు అనుమతి కోరుతూ పై పిటిషనరు పై తెలిపిన కోర్టులో G.O.P.No. 634 / 2022 ను దాఖలు చేసియున్నందు న, సదరు పిటిషన్‌పై ఎవ్వరికైననూ ఎటువంటి ఆక్షేపణలు ఉన్నయెడల **తే30-12-2022దిన ఉదయం 10.30 గంటలకు** హాజరై మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE

SPSR Nellore District registration, Nellore Sub- registration area, Nellore Municipal Corporation limits Kondayapalem area, Door No. 26-1-1920 near, Survey Number 417/1, approved layout plan plot No.58, Layout approved plan area in an extent 30 ankanams with the following boundaries bounded by: East : Layout Road, South: Some extent Road with a distance of 33 feats, West : Plot No.49 with a distance of 36 feats, North: Plot No. 57.
Market Value is Rs. 34,50,000/-
As per local value Market value is Rs. 34,50,000/-

డి. బాలగోపాల రెడ్డి, బి.కాం., బి.ఎల్.,
పిటిషనరు తరపు అడ్వకేట్, నెల్లూరు.

ఆరోగ్య కేంద్రాలకు కిట్లు పంపిణీ

నెల్లూరు: జిల్లాలోని 52 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 29 పట్టణ ఆరోగ్య కేంద్రాలకు 50 చొప్పున కరోనా రాపిడ్ కిట్లను పంపిణీ చేశామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా విస్తతంగా కోవిడ్ బిఎఫ్-7 వేరియంట్ కేసులు నమోదు అవుతున్నాయని కట్టడికి పటిష్ట చర్యలు తీసుకోవాలని కేంద్రం హెచ్చరికలు చేసింది. అంతే కాకుండా కోవిడ్ బి.ఎఫ్ 7 వేరియంట్ కి చెందిన గుజరాత్‌లో రెండు, ఒరిస్సాలో ఒకటి మొత్తంగా మూడు కేసులు మన దేశంలో నమోదు కావడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సూచనలు చేసింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల పరిధిలో మళ్లీ కరోనా పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని, ఈ పరీక్షలు నిర్వహించేందుకు రాపిడ్ కిట్లను పంపిణీ చేశామని జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ ప్రతిరోజు ముగ్గురికి తప్పని సరిగా కరోనా నిర్ధారణ పరీక్షలు జరిపించాలని ఆదేశాలు జారీచేశామన్నారు. ప్రజలు భయాందోళనకు గురికాకుండా తప్పనిసరిగా ప్రతి ఒక్కరు మాస్కు ధరించాలన్నారు. సామాజిక దూరం పాటిస్తూ, శానిటైజర్ తో చేతులు శుభ్రపరచు కోవాలని తెలిపారు.

సి.పి.సి. ఆర్డర్ 21 రూల్ 52 ప్రకారం నోటీసు
కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఇ.పి.నెం. 19 / 2020
ఓ.యస్.నెం. 225 / 2016

మన్నవ సుబ్బారావు - D.H.R./వాది
V/s
సాదినేని శ్రీనివాసులు - J.D.R./ప్రతివాది

టు,
సాదినేని శ్రీనివాసులు, తండ్రి **అయ్యవరప్ప నాయుడు,** గుడ్లూరు గ్రామం మరియు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరు ఇ.పి.లో మీ నుండి రాబట్టుటకు D.H.R. VIII అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి ఒంగోలు కోర్టువారి E.P.No.10/2017 లోని మిగిలిన వేలము మొత్తమును మీకు చెల్లించకుండా నిలుపదల చేయమని కోరియుండి మీకు నోటీసు నిమిత్తం, మీయొక్క అభ్యంతరములు తెలుపుకొనుటకు గాను తేది: 6-1-2023 దిన వాయిదా వేయబడివున్నది. కావున సదరు వాయిదారోజు ఉదయం 10.30 గం॥లకు పై కోర్టులో అనగా కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల పై ఇ.పి. ని నీ పరోక్షమందు తీర్మానించబడును.

(కోర్టు ఉత్తర్వులతో)
సి.హెచ్. హరికృష్ణ
న్యాయవాది, కందుకూరు

కోవూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 487 / 2022
O.S.No. 29 / 2008

యం. అలేఖ్య అలియాస్ **మాధవి** -పిటిషనరు
ఎదిరీలు
యం. రాధ వగైరా - రెస్పాండెంట్లు

To,
R5.**శింగిరి రవికుమార్,**
తండ్రి **శింగిరి వీరాస్వామి,**
దామరమడుగు గ్రామం,
బుచ్చిరెడ్డిపాళెం మండలం,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

నోటీసు

పిటిషనరు పై నెంబరు కేసులో చనిపోయిన నీ తండ్రి డి7 కు నిన్ను కూడ వారసునిగా చేర్చమని పై నెంబరు పిటిషను దాఖలు చేసినందున నీకు నోటీసు నిమిత్తం **తే30-12-2022ది** కి వాయిదా వేయబడివున్నది. ఆరోజు నీవు పై కోర్టులో **ఉదయం గం॥ 10.00** లకు హాజరై నీకు గల ఆక్షేపణలు తెలుపుకొనేది. లేనిచో కేసు నీ పరోక్షమందు తీర్మానించబడును.

పాటూరు రామభద్రయ్య
కె. సనాతన రెడ్డి
పిటిషనరు తరపు అడ్వకేట్లు, నెల్లూరు.

CHANGE OF NAME

I, SYED MANSUR(Old Name) resident of D.No: 25-2-1391, 11th Street, Pragathi Nagar, A-Block, Nellore - 524004, SPSR NELLORE Dt,A.P. Here by declare that I have changed my name as **SYED MANSOOR** (New Name) S/o ABDUL MAZEED.

దోమలతో అవస్థలు

ప్రజాశక్తి-నెల్లూరు: పట్టణంలో దోమలతో నానా ఇబ్బందులు పడుతున్నారు. వీటి బారి నుంచి రక్షించాలని స్థానికులు కోరుతున్నారు.


విద్యాభివృద్ధికి మేకపాటి కృషి

ప్రజాశక్తి-సీతారామపురం: నియోజకవర్గంలో విద్యను అభివృద్ధి చేసింది మేకపాటి కుటుంబమేనని ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న 286 మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లను పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో ఆదర్శ పాఠశాల లు, కస్తూర్బా గాంధీ కళాశాలలు, ఇంజినీరింగ్, డిగ్రీ కాలేజ్, నవోదయ, గురుకుల పాఠశాలలు ఇలా ఎన్నో విద్యాసంస్థలను ఉదయగిరి నియోజకవర్గం నలుమూలలకు వచ్చేలా చేసిన ఘనత మేకపాటి సోదరులకు దక్కుతుందని తెలిపారు. ప్రస్తుతం 200 కోట్ల రూపాయల విలువ చేసే భూమిని అగ్రికల్చర్ కాలేజ్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందజేశారని త్వరలో అగ్రికల్చర్ యూనివర్సిటీ ఉదయగిరి ప్రాంతంలో ఏర్పడుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా వైద్యం రెండు కళ్లుగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. పేద ఇంటి బిడ్డ ఉద్యోగస్థుడైతే ఆ కుటుంబం బాగుపడుతుందని అందుకోసం ఎన్ని వేల కోట్లు ఖర్చు పెట్టేందుకైనా ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో సీతారామపురం, బసినేనిపల్లి, ఒబులారెడ్డిపల్లి, అయ్యవారిపల్లె ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పి.సుధాకర్, అంజయ్య, కొండ య్య, ప్రభాకర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రెహమాన్, వైసిపి నాయ కులు బింతపర్తుల దుర్గయ్య, రామిశెట్టి తిరుపతయ్య, మునగల రామచంద్రారెడ్డి, దుగ్గిరెడ్డి వెంకటరెడ్డి, లకిడి బ్రహ్మయ్య, కల్లూరు వెంకటేశ్వర రెడ్డి, పొట్టి రామచంద్రయ్య, రామ్మోహన్ రెడ్డి, మేరం రామయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ మేకపాటి

ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం గురువారం ఆత్మకూరు పురపాలక పరిధిలోని 23వ వార్డు నెల్లూరు పాలెం ప్రాంతంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావ పెంచలరావు, తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి పులిమి శైలజ రెడ్డి , నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చంద్రా వెంకటసుబ్బనాయుడు, ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలోజరిగింది ఖర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలన పట్ల అవగాహన కల్పించారు. ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకొని నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో టౌన్,రూరల్ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి , సుంకర పెంచల చౌదరి, ఆత్మకూరు మండలం ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి, జిల్లా మాజీ తెలుగు యువత ఉపాధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, కౌన్సిలర్ మాదాల శ్రీనివాసులు నాయుడు, మాజీ వార్డు కౌన్సిలర్ పద్మావతమ్మ, శ్రీకాంత్ నారాయణ , నరేష్, నాయకులు తిరుపతినాయుడు , సి. వెంకటేశ్వర్లు నాయుడు, సురేష్, వెంకటయ్య, దాసరి మధు, రమణయ్య, సునీల్,వెంకట్ సుబ్బయ్య, ప్రతాప్ రెడ్డి, ప్రసాద్ , సురేష్, విజయ్ శ్రీనివాసులు సందీప్ , యుగేష్, హరీష్, సుదీర్, నరేష్, నాగభూషణం పాల్గొన్నారు.


కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

ఘనంగా ధనుర్మాస సంబరాలు

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం, కడనూతల గ్రామంలోని ఆర్ఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ధనుర్మాస సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. చిన్మయ మిషన్ నెల్లూరు పాట్రన్ బత్తిన కుమారస్వామి రెడ్డి సౌజన్యంతో వారి సిబ్బంది ప్రసాద్ సెక్రటరీ, డి శ్రీనివాసరావు, కె లీలా మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ధనుర్మాసం సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎస్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ రాజారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిటెక్ చదువుతున్న దాదాపు 250 మందికి పైగా విద్యార్థినులు ముగ్గుల పోటీలలో పాల్గొని వివిధ థీమ్ లతో రంగవల్లులను అలరించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతులుగా శ్రీమతి పద్మజ రాణి, లీలావతి లక్ష్మీ పాల్గొని విజేతలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రథమ బహుమతికి ముగ్గురుని ఎంపిక చేసి వారికి ఒక్కొక్కరికి రూ.5వేల రూపాయలు విలువచేసే గిఫ్ట్,. ద్వితీయ బహుమతికి ముగ్గురు విజేతలను ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ.4వేలు విలువచేసే గిఫ్ట్ హంపెర్ , తతీయ బహుమతులకు ముగ్గరిని విజేతల ఎంపిక చేసి విద్యార్థులకు రూ.3వేలు విలువ చేసే గిఫ్ట్ హంపర్స్ ఇచ్చినట్లు తెలిపారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి: విద్యాభివద్ధికి జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో ముఖ్యమంత్రి అందజేసిన ట్యాబ్‌లను ఆయన విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడుటకు తల్లులకు విద్య భారం కాకూడదని అన్ని విధాల ఆదుకునేందుకు విద్యారంగంపై ముఖ్యమంత్రి పెద్దపీట వేశారన్నారు. ముఖ్యమంత్రి ఇస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి ఐఎఎస్ డాక్టర్ లాయర్ ఉపాధ్యాయులుగా అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఐజాక్ ప్రవీణ్, సర్పంచ్ పాములూరు సామ్రాజ్యం, జిల్లా కో ఆప్షన్ సభ్యులు షేక్ గాజుల తాజుద్దీన్, జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ ఎస్దాని, ఎంపీటీసీ లు పెద్ద మస్తానీ ఎస్దాని, గొల్లపల్లి తిరుపతయ్య, ముర్తుజా హుస్సేన్, ఇన్‌ఛార్జి ప్రధాన ఉపాధ్యాయులు గౌస్ బాషా, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు వైసిపి నాయకులు పాల్గొన్నారు.


ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ

రైల్వేస్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-బిట్రగుంట: సికింద్రాబాద్ డివిజన్ సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ గురువారం బిట్రగుంట రైల్వే స్టేషన్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సందర్భంగా శాసన సభ్యులు శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయనను కలిసి కోవిడ్‌కి ముందు బిట్రగుంట స్టేషన్ లో ఆగుతూ, ఇప్పుడు ఆగనటువంటి రైల్ ల నిలుపుదలను పునరుద్ధరించాలని,రైల్వే గేటు కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా రైల్ ఓవర్ బ్రిడ్జి పనులు త్వరగా ప్రారంభించాలని,వేలాది ఏకరాల రైల్వే స్థలాన్ని సద్వినియోగం చేసుకునేలా ఏదైనా కర్మాగారాన్ని ఇచ్చే అవకాశాన్ని పరిశీలించాలని, బిట్రగుంట స్టేషన్లో ఇంటర్ సిటీ నిలుపుదల గురించి,కావలి స్టేషన్ లో యశ్వంతపూర్ ఎక్స్ ప్రెస్,శబరి ఎక్స్ ప్రెస్ ల నిలుపుదల గురించి, సీనియర్ సిటిజన్ లకు ఉపయోగపడేలా కావలి రైల్వే స్టేషన్లో లిఫ్ట్ సౌకర్యం గానీ లేక అండర్ పాస్ బ్రిడ్జ్ నిర్మించాలని జిఎంతో మాట్లాడమని, సానుకూలంగా స్పందించారు అని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య, సిఐటియు మండల కార్యదర్శి చల్ల నరహరి, వైసిపి మండల కన్వీనర్ మద్దిబొయిన వీర రఘు, రైల్వే అభివద్ధి కమిటీ సభ్యులు నూరుద్దీన్. మేకల శ్రీనివాసులు, జెడ్పీటీసీ మాద్దిబోయిన కీర్తన,తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం అందించడంలో విఫలం

ప్రజాశక్తి-కొడవలూరు: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వరద నష్టపరిహారం అందించడంలో విఫలమైందని టీడీపీ కోవూరు ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన బుచ్చిరెడ్డిపాలెం నగర పరిధిలోని పంచేడు గ్రామంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని హరిజనవాడలో ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి మూడున్నర సంవత్సరం గడుస్తున్న ప్రజల సమస్యలు ఒకటి కూడా తీర్చలేదన్నారు. అనేకమంది అర్హతకాలం కూడా ఇళ్లు రాలేదంటూ తమ దష్టికి తీసుకువచ్చారు . పుట్టికి 200 కిలోల వరకు వడ్లను అన్యాయంగా తీసుకుంటు-న్నారన్నారు. గిట్టు-బాటు- ధర కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో బత్తుల హరికష్ణ, దుద్దిశెట్టి హరినాథ్, మినగల్లు సురేష్ రెడ్డి, శేషయ్య, వింజం మహేష్, తదితరులు పాల్గొన్నారు.

జలదంకి

మాండూస్ తుపాన్ వల్ల జలదంకి ,కొండాపురం, కావలి ,కలిగిరి మండలాలలో వరి, మినుము ,మిర్చి తదితర పంటలు పల్లపు ప్రాంతాలలో ఉన్నటువంటి పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం అందలేదని రైతులు వాపోయారు. రైతు సంఘం మండలం కార్యదర్శి గడ్డం మాల్యాద్రి ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు మాల్యాద్రి, అధికారులకు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఎకరానికి పదివేల రూపాయలు నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు.



నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి: సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం వెంగళరావు నగర్లోని సంస్థ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో స్థానిక ఇందిరా నగర్ మాజీ కౌన్సిలర్ గంధంప్రసన్నాంజనేయులు తమ్ముడు కీర్తిశేషులు గంధం. వీరాంజనే యులు జన్మదినం సందర్భంగా నిరుపేదలకు నిత్యం సరుకులు అందజేశారు. పరిసరప్రాంతమైన సర్వాయపాలెం గిరిజన ప్రాంతంలో పేదలకు చికెన్ బిర్యానీ, దుప్పట్లు అందజే శారు. ఈ కార్యక్ర మాల్లో ముఖ్య అతి థు లుగా నెల్లూరు జిల్లా రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యులు మాజీ కౌన్సిలర్ గంధం. ప్రసన్నాంజనేయులు, దాతలు వడ్డి.వెంకటేష్-సంతోషం దంపతులు, వాలంటీర్ కాగొల్లు .రామదుర్గా, కుట్టు శిక్షణ ట్రైనర్ ఆయేషా, సంస్థ అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

జగన్ అభిమానులకు ధన్యవాదాలు



ప్రజాశక్తి-కావలి: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి50వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు పోస్టల్ శాఖ కల్పించిన ఈ పోస్టు సేవలు వినియోగించుకున్న జగన్ అభిమానులకు పోస్టల్ శాఖ సిబ్బంది ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కావలి పోస్ట్ మాస్టర్ ఎ. వి. కష్ణయ్య మాట్లాడుతూ తమ సేవల ద్వార కావలి హెడ్ పోస్టు ఆఫీస్‌లో 10 634 మంది పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. 26 వ వార్డులోనే 350 ఈ పోస్టు సేవలు వినియోగిం చుకున్నారని హెడ్ పోస్టు మాస్టర్ తెలిపారు.

పెన్షన్ల వెరిఫికేషన్‌లో పారదర్శకత చూపాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: పెన్షన్ ల వెరిఫికేషన్ లో పారదర్శకత చూపాలని ఎంపిడిఒ సి.శ్రీనివాసులు తెలియజేశారు. గురు వారం మండల పరిషత్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం మండలంలో 4850 పెన్షన్లు పంపిణీ చేయడం జరుగు తుందని తెలిపారు. వాటిలో 137 మందికి వివిధ కారణాల వలన అనర్హుల కింద నోటీసులు జారీ చేశామన్నారు. సంబంధించిన వెల్ఫేర్ సహాయకులు ఖచ్చితమైన ఆధారాలు చూసి వారు అర్హులో కాదో సరైన ఆధారలతో సమాచారాన్ని ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు.


మాట్లాడుతున్న మాజీ ఎంఎంసి చైర్మన్ మన్నేటి

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి: విద్యార్థులకు పేదలకు విద్యాసామగ్రి, దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులను మన ఫౌండేషన్ అధినేత మాజీ ఎంసి చైర్మన్ మన్నేటి వెంకట రెడ్డి పంపిణీ చేశారు. గురువారం నియోజక వర్గ పరిధిలోని కొండాపురం ఎస్సి, బిసి హాస్టల్ విద్యార్థులకు విద్యా సామగ్రి, కాస్మోటిక్స్ దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మన్నేటి మాట్లాడుతూ హాస్టల్ విద్య తోనే విద్యార్థుల చక్కటి భవిత ఉన్నత శిఖరాలకు చేరుతారని ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను నెరవేర్చా లన్నారు. విద్యార్థుల చదువుకు కుటుంబ ఆర్థిక పరిస్థితులు భారం కాకూ డదని మన ఫౌండేషన్ విద్యార్థులు ఉన్నతి చదు వులకు తోడ్పాటు కలిగి ఉంటుందని విద్యార్థులకు భరోసా కల్పించారు. కార్యక్ర మంలో యుటిఎఫ్ నాయకులు రంతు జాని, యడమ తిరుపతయ్య, భాగ్యం శ్రీనివాసులు, మున్నా, బాబు, బాబు హైరర్స్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు మహాసభలకు తాటిపర్తికి ఆహ్వానం

ప్రజాశక్తి-కొడవలూరు: విజయ వాడలోని పీబీ సిద్ధార్థ కళాశాల ఆడోటో రియంలో జరిగే 5వ ప్రపంచ తెలుగు మహాసభలకు మండ లంలోని వెంకన్నపురం ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయుడు తాటిపర్తి వెంకటేశ్వర్లకు ప్రపంచ తెలుగు మ హాస భలకు గురువారం ఆహ్వా నం అందినట్లు- తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ దేశ విదేశాల నుంచి 1300 మంది తెలుగు రచయితలు పాల్గొ న్నారని, అందులో హెచ్ఎం తాటిపర్తి ఉండడం విశేషమని తెలియజేశారు. తాటిపర్తికి ఆహ్వానం అందడ ంపై పలువురు ఉపాధ్యాయులు అభినం దనలు తెలిపారు.



రిజర్వేషన్ కల్పించిన ఘనత చంద్రబాబుదే

ప్రజాశక్తి-కావలి: కాపులకు ఐదుశాతం రిజర్వేషన్ సమంజసమే అన్న కేంద్రం వ్యాఖ్యలకు స్పందిస్తూ, ఆ నిర్ణయంతో చంద్రబాబు నాయుడుకు కతజ్ఞతలు తెలు పుతున్నానని .టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, కాపు నేత మలిశెట్టి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. 2019 టీడీపీ ప్రభుత్వ హయాంలో కాపులకు 5 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించిన ఘనత టీడీపీ ప్రభుత్వం దేనన్నారు.

